# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 368 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.14.05.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 13**

మంగళవారంరోజు టేకులపల్లి మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ,తో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్ టిపిసిసి నంబర్ నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమళ్ళ. వెంకటేశ్వర్లు(టీవీ), సేవదల్ మండల అధ్యక్షులు శీలం. రామ్మోహన్ రెడ్డి, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వినీల్, సందీప్ రెడ్డి,భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నాని మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చింతిరియాల సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసిన ఉపముఖ్యమంత్రి



**మహబూబాద్ జిల్లా నిరాస్ న్యూస్ మే 13**

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క మహబూబాద్ జిల్లా లో బయ్యారం మండలం లక్ష్మీ నరసింహ పురం గ్రామంలో 33 బై 11 వీకే సబ్స్టేషన్ ప్రారంభోత్సవం వేడుకల్లో భాగంగా ఈరోజు రావడం జరిగింది మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఇల్లెందు నియోజకవర్గం ఎమ్మెల్యే కొమరం కనకయ్య ఖమ్మం జిల్లా ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పోలీస్ సిబ్బంది ఫ్రెంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరు కృషితో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భూక్య లక్ష్మీ పొన్నబోయిన మాధవి దేవి సత్య మనోరమ్మ 30 వార్డు విజయమ్మ లక్ష్మక్క ఇంటికి వెళ్ళింది కొండపల్లి లక్ష్మీ గా నిర్మల రెడ్డి

## ఇకపై భారత్ జోలికి వెళ్లం పాకిస్థాన్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగిన డీజీఎంఓ స్థాయి చర్చల్లో ఇండియా, పాక్ దేశాలు కీలక ఒప్పందాలు చేసుకున్నాయి. భారతదేశం , పాకిస్తాన్ మధ్య కాల్పులు ఉండకూడదని, ఎలాంటి దూకుడు చర్యలకు పాల్పడకూడదని ఇరు దేశాలు ఒక నిర్ణయానికి వచ్చాయి.లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ , మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా హాట్‌లైన్ ద్వారా చర్చలు జరిపి, సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడానికి ఒకరికొకరు సహకరించుకోవాలని తెలిపారు. ఇకపై ఒక్క బుల్లెట్ కూడా సరిహద్దులు దాటకూడదని, శత్రుత్వాన్ని పెంచే చర్యలకు స్వస్తి పలకాలని ఇరు దేశాలు తీర్మానించాయి.కాల్పుల విరమణ తర్వాత రెండు రోజుల్లోనే ఈ చర్చలు జరగడం, అందులో పాకిస్తాన్ సానుకూలంగా స్పందించడం మరింత ఆశాజనకంగా ఉంది. పాకిస్తాన్ డీజీఎంఓ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించబోమని, ఎలాంటి దూకుడు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేసింది. భారత ఆర్మీ ఈ చర్చల సారాంశాన్ని అధికారికంగా ట్విట్టర్‌లో తెలియజేయడం జరిగింది. ఈ ఒప్పందం నిలకడగా కొనసాగడానికి ఇరు దేశాలు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నాయో చూడాలి. బలగాల ఉపసంహరణపై చర్చలు జరగడం కూడా సానుకూల పరిణామమే.చర్చల సమయంలో పాకిస్తాన్ బాడీ లాంగ్వేజ్ చాలా డిఫెన్స్ మోడ్‌లో ఉందని అధికారులు అంటున్నారు. అందుకే పాకిస్తాన్ దూకుడుగా వెళ్లేందుకు అవకాశం లేదనే చర్చ నడుస్తోంది.

## తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్ టి ఐ) కు కొత్తగా నియమితులైన కమీషనర్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు నూతన సమాచార కమీషనర్లుగా నియమితులైన పీబి శ్రీనివాసరావు, మొహిసినాపర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యా రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు.

## తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డికాంగ్రెస్ సర్కార్ వచ్చింది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

కాంగ్రెస్ హయాంలో చేసిన కార్యక్రమాలు



1. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ.
2. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు.
3. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం.
4. గ్యాస్ సబ్సిడీ.
5. రైతు భరోసా.
6. BC కమీషన్ ఏర్పాటు.
7. కులగణన పూర్తి.
8. రైతు కమీషన్ ఏర్పాటు.
9. విద్యా కమీషన్ ఏర్పాటు.
10. ఆర్యవైశ్య కార్పొరేషన్.
11. రైతు కూలీలకు రైతు భరోసా.
12. సన్న వడ్లకు 500 బోనస్.
13. సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు.
14. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.
15. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణతో పాటు ఫలితాల వెల్లడి.
16. SC వర్గీకరణ పూర్తి చేశాము.
17. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.
18. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.
19. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.
20. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం.
21. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.
22. గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన.
23. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.
24. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.
25. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.
26. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.
27. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము.
28. ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం.
29. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.
30. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం.
31. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
32. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
33. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
34. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము.
35. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము.
36. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళిక.
37. ప్రభుత్వ హాస్పిటల్స్ లో, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా క్యాంటీన్ లు.
38. ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుక ఉచితం.
39. మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు.
40. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ.
41. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ.
42. మహిళా సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలు.
43. మహిళా సంఘాలకు ఇటుక బట్టీల తయారీ పరిశ్రమలు.
44. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు 6 వేల కోట్లు కేటాయింపు.
45. సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా 2 లక్షల 49 వేల 830 మందికి సుమారు 1065. 85 కోట్ల రూపాయల సహాయం అందజేత.
46. పదేళ్ళ తరువాత అంగన్వాడీ లలో సుమారు 12 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం.
47. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్.
48. ప్రైవేట్ కు ధీటుగా సర్కారు బడులు.
49. తొలి మహిళా కమాండో బృందం టీం శివంగి.
50. దేశంలోనే తెలంగాణ పోలీస్ పనితీరుకు నెం. 1 స్థానం.
51. ప్రపంచ సుందరి పోటీలు తెలంగాణలో నిర్వహణ.
52. రేషన్ షాపుల ద్వారా 1 కోటి 50 లక్షలకు పైగా తెలంగాణ ప్రజలకు 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ.
53. సింగరేణి చరిత్రలో సువర్ణ అధ్యాయం ఓడిశాలోని నైనీ గనిలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం.
54. భూ భారతి ద్వారా అర్హులైన ప్రతి రైతుకు భూమి హక్కు పత్రాలు.
55. స్కిల్ ఇండియా యూనివర్సిటీ.
56. గ్లోబల్ బిజినెస్ హబ్ గా హైదరాబాద్.
57. తెలంగాణ నుండి పిలిప్పీన్స్ కు ఏటా 60 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేస్తున్నాం.
58. మధురై మీనాక్షి ఆలయం నమునాలో భద్రకాళీ దేవాలయం అభివృద్ధి.
59. భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం సుమారు 32 కోట్ల కేటాయింపు.
60. తెలంగాణలో ఆహార ఉత్పత్తుల రంగంలో 16 వేల కోట్ల పెట్టుబడులు.
61. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా మూడు టిమ్స్. అల్వాల్ లో సెంటర్ ఆఫ్ ఎక్షలెన్స్ ఫర్ న్యూరో సైన్సెస్, సనత్ నగర్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ సైన్సెస్, కొత్తపేటలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ గ్యాస్ట్రో సైన్సెస్.
62. అమ్మ హస్తం పేరుతో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులు ఇవ్వబోతున్నాం.
63. వందేండ్ల అవసరాలు తీర్చేలా డ్రైపోర్ట్ రీజినల్ రింగ్ రోడ్ సమీపంలో నిర్మాణం చేయబోతున్నాం.
64. 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ, ఎయిర్ పోర్ట్ టు ఫ్యూచర్ సిటీకి మెట్రో విస్తరణ కు ప్రణాళికలు.
65. వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము.
66. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము.
67. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం ఇక క్యూ లైన్ లేకుండా%తీ% ప్రజలకు ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలు చేయబోతున్నాం.
68. సిరిసిల్ల నుండి మోడ్రన్ డ్రెసెస్ పెద్దూరు శివారులోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ సిద్ధం 2 వేల మంది మహిళలకు ఉపాధి.
69. తెలంగాణ ఫైబర్ నెట్ తో ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు 424 మండలాలలో 8891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేయడంతో పాటు మరో 7187 పంచాయితీలకు సేవలు అందించేందుకు సిద్ధం.
70. మహిళలకు భద్రతగా నిలుస్తున్న %ు ఝుటవ% యాప్.
71. నీటి పారుదల శాఖలో 423 మందికి నియామకాలు. 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు, 224 మంది ఏఈలు.
72. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ.
73. జగిత్యాల అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు జయశంకర్ వర్సిటీ గుర్తింపు 75 ఎకరాల స్థలంలో ఏర్పాటుకు ప్రతిపాదనలు.
74. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ లో వసతితో కూడిన నాణ్యమైన విద్య.
75. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ కోసం 55 నియోజకవర్గాలకు 200 కోట్ల చొప్పున 11 వేల కోట్లు విడుదల.
76. యాసంగి సీజన్ సన్న వడ్లు సేకరణ కోసం 1500 కోట్లు కేటాయింపు.
77. త్వరలో ఆర్టీసీ లో 3 వేలకు పైగా కొలువులు.
78. గ్రామాలలో సుమారు 11 వేల రెవిన్యూ పాలన అధికారుల నియామకాలు చేయబోతున్నాం.
79. గురుకులాలో 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు కోడింగ్ కోర్సులు. 2025-26 విద్యా సంవత్సరంలో 238 గురుకులాలో శిక్షణ ఇవ్వబోతున్నాం.
80. సర్కారు యూనివర్సిటీ లలో టీచింగ్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం.
81. ప్రభుత్వ హాస్పిటల్స్ లో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించబోతున్నాం.
82. కాళేశ్వరంలో మే15 నుండి సరస్వతీ పుష్కరాల నిర్వహణ కోసం 35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది.
83. మహిళా సంఘాలకు 21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. ఇక మీద ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల చొప్పున వడ్డీ లేని రుణాలు ఇస్తాం.
84. గిగ్ వర్కర్ల భద్రత కోసం మే 1 కల్లా గిగ్ వర్కర్ల చట్టం ఈ చట్టం ద్వారా సుమారు 4 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.
85. ఏడాదిలో రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడి.
86. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.
87. తెలంగాణ రైతుల (మిగతా 3 లో)

## మాగనూర్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల కేంద్రం లో నిర్వహిస్తున్న డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణా కేంద్రం శిబిరాల సందర్భంగా మక్తల్ వైష్ణవి జూనియర్ బాలికల కళాశాల వారి ఆద్వర్యంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ ను అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ దేశం కోసం ఆడుతున్నటువంటి క్రీడాకారుల్లో 80 శాతం మంది క్రీడాకారులు ఇలాంటి మారుమూల ప్రాంతాల నుండి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ దేశం కోసం ఆడుతున్నారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, గణేష్ కుమార్, ఆలూకూరి రవికుమార్,అశోక్ గౌడ్, కున్సి నాగేందర్,హేమ సుందర్, శివరాం రెడ్డి, నాగేశ్వర్ రావు,కల్లూరి గోవర్దన్, ఎన్ ఎస్ యు.ఐ రవి, డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు, పిడి రాకేష్, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే నివాసంలో అమరచింత పట్టణానికి చెందిన వేంకటేశ్వరి 17500.మక్తల్ మండలం సామన్ పల్లి గ్రామానికి చెందిన అనిల్ 18500. చిన గోప్లాపూర్ కొండా రెడ్డి.16000.లకు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా "వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ.వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి శ్రీనివాస్, ఒబ్లేష్,చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి. భాజపా గీత సెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి


నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వర్ గ్రామం .తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి విలువలు పెంపొందించేందుకు,గ్రామీణ సంస్కృతుల్ని కాపాడందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా గీత సెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్ డిమాండ్ చేశారు.వారు మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్ లో గ్రామ దేవత మరియు గౌడ కుల దేవత శ్రీ రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతలు సంస్కృతికి ప్రతిబింబాలని,గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆచారాలను సాంస్కృతిని కనుమరుగు చేసేందుకు గ్రామదేవతల ఆలయాల అభివృద్ధిని విస్మరించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తెలంగాణ ప్రజల ఆదరణతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ దేవతల ఆలయాల అర్చకుల సమస్యలను పరిష్కరించాలని, ఆలయాలకు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం హైడ్రా పేరుతో ఏ రకంగా అయితే చెరువుల అభివృద్ధిని చేస్తున్నారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గౌడ కులస్తులు బండారు మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్,భాజపా సీనియర్ నాయకులు ధన్వాడ రామచంద్రయ్య గౌడ్,మహేష్ గౌడ్,జీవన్ గౌడ్,సాయి శివ శంకర్ గౌడ్,రాజేందర్ గౌడ్,సురేందర్ గౌడ్,దండు కృష్ణయ్య,రవి గౌడ్,మాజీ సర్పంచ్ శివలింగమ్మ గౌడ్,మంజుల సుభాషిని,అరుణ,స్వప్న, భూమిక తదితరులు పాల్గొన్నారు

## బెయిల్ కోరుతూ పిఎస్ఆర్ పిటిషన్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : సినీనటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు పెట్టిన కేసులో బెయిల్ ఇవ్వాలంటూ సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఉన్నత స్థాయి అధికారులు తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. ప్రభుత్వ రాజకీయ వేటలో భాగంగా తనపై గుంటూరు, నగరపాలెం పోలీసులు మరో కేసు నమోదు చేయించిందన్నారు. జత్వానీ ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో సస్పెండ్ అయిన నాటి నుంచి తాను దర్యాప్తుకు సహకరిస్తానని చెబుతూనే ఉన్నట్లు వివరించారు. జత్వానీ నిర్దిష్ట ఆరోపణలు తనపై చేయలేదన్నారు. కేసు దర్యాప్తునకు సహకరిస్తున్నప్పటికీ సహకరించడం లేదని పోలీసులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంగళవారం దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా దర్యాప్తును సాగదీయడం వెనుక దురుద్దేశాలు ఉన్నాయన్నారు. ఇదే కేసులో ఇతర అధికారులు కేసు విచారణపై స్టే ఉత్తర్వులు పొందారని గుర్తు చేశారు.

## ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ కు ఎంత నష్టమో తెలుసా 70 ఏళ్ల హిస్టరీలో ఇదే తొలిసారి



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

పహల్గామ్ దాడి తర్వాత మోడీ ప్రభుత్వం ఆపరేషన్స్ సింధూర్‌ను ప్రవేశపెట్టి పాకిస్తాన్ పై దాడిలు చేసి ఏకంగా 100 మంది ఉగ్రవాదులను మట్టు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మోడీ సర్కార్ ఆపరేషన్ సింధూర్ పేరుతో.. పాకిస్తాన్ పై ఎదురుదాడిలో సక్సెస్ అందుకుంది. ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ పై ప్రయోగించిన నరేంద్ర మోడీ సర్కార్.. 9 ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా పెట్టుకొని దాడి చేసి కుప్ప కూల్చేశాయి. అర్ధరాత్రి ఒంటిగంట 44 నిమిషాలకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి మరి ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రవాదులను నేలమట్టం చేసింది. ఇక అప్పటికే ఆకలి బాధలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్తాన్.. ఇండియాతో యుద్ధం పెట్టుకుని మరింత కష్టాల్లో పడింది. ఉగ్రవాదుల మృతి తర్వాత పాకిస్తాన్ ఇండియా పై దాడికి సమయస్ఫూర్తితో ఇండియన్ వాయిస్ ఏనా వాటిని గగనతలంలోనే డేస్ట్రో చేసేసింది అంతేకాదు పాకిస్తాన్ ఎయిర్బ్యాస్ పై ఫోకస్ చేసింది. రావుల్పిండి, ముసఫ్, పర్సుర్, సుక్కురు, ఎయిర్ బేస్‌లను టార్గెట్ చేసిన ఇండియన్ ఆర్మీ.. దాడులు చేసి సక్సెస్ అందుకుంది. దీంతో ఒకరోజు పాటు పాకిస్తాన్ దేశంలో విమానాలు ఎగరకుండా చేసింది. ఇండియన్ ఆర్మీ ఇలాంటి నేపథ్యంలో పాకిస్తాన్ ఇండియా తో వైరం పెట్టుకోవడంతో పాకిస్తాన్‌కు సహాయం చేయడానికి కూడా ఎవరు ముందుకు రాలేదు. ప్రపంచ దేశాలను అప్పు అడగాల్సిన పరిస్థితి పాక్‌కు నెలకొంది. ఇక ప్రస్తుతం ఈ దేశంలో జనాలు ఆకలి చావులు, అడుక్కునే పరిస్థితి నెలకొన్నాయి. అలాగే.. పెట్రోల్ డీజిల్ నిల్వలు కూడా తగ్గిపోతున్న పరిస్థితి. ఇక సైనిక వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతింటుంది. ఇలా.. అన్ని రంగాలపై ఇండియన్ ఆర్మీ నిర్వహించిన దెబ్బ స్ట్రాంగ్ గా పడింది.

## మెగా రక్త దాన శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన ఫౌండేషన్ ముఖ్య సలహాదారుల,ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య







నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెంలో మే 19న జరిగే మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ ముఖ్య సలహాదారులు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్,టి జి ఓస్ జిల్లా అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య. అనంతరం మాట్లాడుతూ..ఈ వేసవిలో బ్లడ్ బ్యాంక్ లో సరిపడ బ్లడ్ నిల్వలు లేక రక్తం అవసరమున్న వారికి కావాల్సిన బ్లడ్ గ్రూపు దొరకక ఇబ్బందులు పడుతున్నారనీ కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు క్లబ్ నేషనల్ ఫౌండర్, ప్రెసిడెంట్ జె బి బాలు పుట్టిన రోజు మే 19 సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు.ఈ రక్తదాన శిబిరం కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా శారద విద్యాలయం స్కూల్ నందు నిర్వహించబడునని, రక్త దాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి ఇస్తున్నట్లు క్లబ్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.యువతి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సంగం వెంకట పుల్లయ్య మరియు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ బాలు కోరారు.దీనిని విజయవంతం చేయుటకు అందరూ సహకరించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాకర్,జుబ్బు (టోనీ),బాలు నాయక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు


## పౌరా సరఫరాల శాఖామంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ అధ్యక్షులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు, ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి. రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత సన్న బియ్యం పథకం ప్రజలకు ఓ వరంలా మారిందని, సన్నబియ్యం మంత్రిగా మీ ఘనత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అభినందిస్తూ – రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు దారులు సన్నబియ్యం పథకం వల్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు గుర్తుచేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక రూప , రజిత , సునీత మరియు ఇతర మహిళ నాయకులు పాల్గొనడం జరిగి నది

## మాగనూర్ లో అంగరంగ వైభవంగా రథోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవం. తెల్లవారుజామున శ్రీ



లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు రతాన్ని రంగురంగులుగా పువ్వులతో అలంకరించి అశేష భక్తుల మధ్య ఉత్సవమూర్తులను ఊరేగించారు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు ఆలయ పరిసరాలు గోవిందా నామస్మరాలతో మార్మోగాయి ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక పూజలు చేశారు అధిక సంఖ్యలో భక్తులు ఆ గ్రామాల నుంచి బొంబాయి పునః హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి చాలామంది భక్తులు పాల్గొన్నారు

## జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో వివిధ విత్తన కంపెనీల తనిఖీలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే,12 నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో గండి మైసమ్మ దుండిగల్, కుత్బుల్లాపూర్ బాలానగర్ మండలం లో వివిధ విత్తన కంపెనీ లను తనిఖీ చేయడం తనిఖీలు నిర్వహించడం జరిగింది . జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చంద్రకళ ఆధ్వర్యంలో ఎం శివకుమార్ విత్తన ధ్రువీకరణ అధికారి హైదరాబాద్ వారు మండల వ్యవసాయ అధికారి యాదగిరి, బాలనగర్ మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ కొంపల్లి లోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కుత్బుల్లాపూర్ మండలంలోని తెలంగాణ స్టేట్ సీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్



విత్తన కంపెనీలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి విత్తన కంపెనీ నాణ్యమైన విత్తనము తయారు చేయాలని స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులు విత్తన నిల్వలను పరిశీలించడం జరిగింది. ఎవరైనా కంపెనీవారు అనుమతి లేని విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు సరఫరా చేస్తే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేయడం జరిగింది ఇట్లు జిల్లా వ్యవసాయ అధికారి మేడ్చల్.....

## అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో సమీక్ష

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని అధికారులను ఆరా తీసిన మంత్రి సురేఖ ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని తెలుసుకున్న మంత్రి ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని అడిగిన మంత్రి సురేఖ. కాగా, మంత్రికి వివరించిన వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అడిగిన మంత్రి. అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించిన అధికారులు నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు వివరణ. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న మంత్రి సురేఖ. వన్యప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో



ఎటువంటి అశ్రద్ధ వహించద్దని అధికారులకు మంత్రి సురేఖ ఆదేశం ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని సూచన. కాగా, ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ చెక్కు అందజేత : నగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ నివాస్ న్యూస్ మే 13

అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి, కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ గత డిసెంబర్‌లో మృతిచెందారు. ఈ సందర్భంగా కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కార్పస్ ఫండ్ ద్వారా అందించిన ఆర్థిక సహాయం, కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతుడి భార్య వజ్రమ్మకు కమిషనర్



గౌస్ ఆలం స్వయంగా చెక్కును అందించారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలవరం నిర్వాసితుల నష్టపరిహారంపై దర్యాప్తు అవసరం

నివాస్ న్యూస్ ప్రతినిధి

విశాఖపట్నం : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారంపైనా, అటవీ హక్కుల చట్టం కింద వ్యక్తిగత, కమ్యూనిటీ పట్టాలపైనా లోతైన దర్యాప్తు అవసరమని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ పూర్వ కమిషనర్ ఇఎఎస్.శర్మ తెలిపారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు మంగళవారం ఓ లేఖ రాశారు. ఆ వివరాలను మీడియాకు వివరించారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా లక్షకుపైగా ఆదివాసీలు నిర్వాసితులవుతున్నారని పేర్కొన్నారు. 'రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ కింద నిర్వాసితులకు ఉన్న హక్కులను కోల్పోవడమే కాకుండా 2006 అటవీ హక్కుల చట్టం కింద పోడు వ్యవసాయం చేస్తున్న వారికి రావాల్సిన వ్యక్తిగత, కమ్యూనిటీ పట్టాలు కూడా కోల్పోయే అవకాశం ఉంది. నిర్వాసితుల నష్టపరిహారం విషయానికొస్తే ఒక న్యూస్ రిపోర్టు ప్రకారం.. మొదటి ఫేజ్ (41.5 మీటర్ల లెవెల్)లో 20,946 కుటుంబాలు, రెండవ ఫేజ్ (45 మీటర్ల లెవెల్)లో 85,000 కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారని, వారికి ఇవ్వవలసిన నష్టపరిహారం మొదటి ఫేజ్‌లో ఆరు నుంచి ఏడు వేల కోట్ల రూపాయలుగా, రెండవ ఫేజ్‌లో 30 వేల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. 2025 మార్చి 27న రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రకారం 2019-24లో ముందున్న ప్రభుత్వం నిర్వాసితులకు ఎటువంటి నష్ట పరిహారమూ జమ చేయలేదు. కానీ ముందున్న ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 19న తెలియజేసిన వివరాల ఆధారంగా అప్పటి ప్రభుత్వం 14,110 మంది నిర్వాసితులకు రూ.19,080 కోట్ల నష్టపరిహారం అప్పటికే ఇవ్వడం జరిగిందని, ఈ రెండు ప్రకటనలలో తెలియజేయబడిన వివరాల ఆధారంగా ముందున్న ప్రభుత్వం ప్రస్తావించిన రూ.19,080 కోట్ల నష్టపరిహారం దుర్వినియోగం అయినట్లు కనిపిస్తోంది.

# బలోచిస్తాన్ చరిత్ర ఏంటి ? ప్రత్యేక దేశాన్ని బలోచిస్థాన్ ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారు ?

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

బల్చిస్తాన్ చెప్పిన నిజం దాడి తర్వాత ఇండియా పాకిస్థాన్ పై విజయవంతంగా దాడులు ఉగ్రవాద శిబిరాలను, ఉగ్రవాద కేంద్రాలను , ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇది జరిగిన తర్వాత పాక్ భారత్ పై డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్షిపణులతో దాడులకు పాల్పడేందుకు సిద్ధమయింది. అయితే మన ఆర్మీ ఆ ప్రయత్నాలను నిర్వీర్యం చేసి విజయం సాధించింది. ఈ తరుణంలో బలుచిస్తాన్ ఆర్మీ పాక్ పై దాడులకు పాల్పడింది. బలుచిస్థాన్ ప్రాంతం తమ ఆధీనంలోకి వచ్చిందని ప్రకటించుకుంది. అయితే అసలు బలుచిస్థాన్ చరిత్ర ఏంటి. ఏందుకు వారు ప్రత్యేక దేశం కోరుకుంటున్నారో తెలుసుకుందాం.



బలోచిస్థాన్ పేరుకు అర్థం ఏంటంటే

బలోచిస్థాన్ అనే పదం బలుచ్ , స్థాన్ అనే రెండు పదాల కలయికతో ఏర్పడింది. బలుచ్ అనేది ఆ ప్రాంతంలో నివసించే ప్రజల్ని సూచిస్తుంది. వీరు ఇండో - ఇరాన్ మూలాలు కలిగి ఉన్న గిరిజనులు. వీరు బలోచి భాషను మాట్లాడతారు. బలో అంటే బల్ అంటే బలోచ్ ప్రజలను ఓచ్ అంటే పాత ఇరానియన్ భాష ప్రకారం జాతి లేదా సమూహం అనే అర్థం వస్తుంది. ఇస్తాన్ అనేది పర్షియన్ పదం. అంటే ప్రత్యేక ప్రాంతం లేదా దేశం అనే అర్థం వస్తుంది. బలోచిస్తాన్ అంటే పాకిస్థాన్ లాగా బలూచ్ ప్రజలు నివసించే దేశం అనే అర్థం వస్తుంది.

బలోచిస్థాన్ చరిత్ర లోకి వెళ్తే.

బలోచిస్థాన్ చరిత్రలోకి వెళ్తే 1839లో బ్రిటిష్ సైన్యం కలత్ పై దాడి చేసింది. కలత్ అంటే ఇప్పుడు బలోచిస్థాన్ ప్రాంతాన్నే నాడు కలత్ గా పిలిచేవారు. కలత్ ను మీర్ మెహ్రాబ్ ఖాన్ అహ్మద్ జాయ్ 1817 నుండి 1839 వరకు పాలించారు. బ్రిటీష్ వారు ఆఫ్ఘనిస్తాన్ పై దాడి చేసినప్పుడు కలత్ రాజు మీర్ మెహ్రాబ్ ఖాన్ అందుకు ఆంగ్లేయులకు సహకరించలేదు. ఈ కారణంగా 1839 లో కలత్ పై బ్రిటీషర్లు దాడి చేసి మెహ్రాబ్ ఖాన్ ను చంపివేశారు. స్థానిక గిరిజన సర్ధార్ నాయకులతో ఈ ప్రాంతాన్ని ఆంగ్లేయ పాలకులు తమ అదుపులో పెట్టుకున్నరు. ఇది బలోచ్ గిరిజన ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఈ కారణంగా తరచూ ఆంగ్లేయులపై వీరు తిరుగుబాటు చేసే రు. 1920ల నాటికి బలోచ్ జాతీయవాదానికి అంకురార్పణ జరిగింది. ప్రజల్లో తీవ్ర స్వాంతంత్ర కాంక్ష పెరిగింది.

1929లో అంజుమన్ - ఏ- ఇత్తెహాద్ - ఏ- బలోచిస్తాన్ అనే సంస్థ పురుడు పోసుకుంది. ఈ సంస్థ బలోచ్ సంస్కృతిని కాపాడటం, కలోత్ రాజ్య స్వతంత్ర కోసం అంటే బలోచిస్థాన్ ఏర్పాటు డిమాండ్ లక్ష్యంగా పని చేయడం ప్రారంభించింది. వలస రాజ్యాలకు స్వాతంత్రం ఇచ్చే సమయానికి అంటే భారత దేశ విభజన సమయానికి కలత్ రాజ్యం మీర్ అహ్మద్ యార్ ఖాన్ నాయకత్వంలో స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. సాక్షాత్తు పాకిస్థాన్ పితగా చెప్పుకునే మహమ్మద్ అలీ జిన్నా ఈ డిమాండ్ కు మద్ధతు ఇవ్వడం గమనార్హం. కలత్ స్వతంత్రతను ముస్లింలీగ్ గౌరవిస్తుందని 1947 ఆగష్టు 11వ తేదీన ఇరువురు నేతల మధ్య ఒప్పందం కుదిరింది. కాని పాకిస్థాన్ ఈ ఒప్పందాన్ని తుంగలో తొక్కి 1948 మార్చి 27వ తేదీన తమ సైన్యంతో కలత్ ను బలవంతంగా ఆక్రమించుకుంది. విలీన ఒప్పందంపై సంతంకం చేయాలని కలత్ నేతలపై ఒత్తిడి ప్రారంభించింది. దీంతో కలత్ భారతదేశంలో కలిసేందుకు సిద్ధమవుతోందని అయితే బౌగోళిక పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదని భారత దేశ నాటి ప్రధాని నెహ్రూ తిరస్కరించారన్న వార్తలు వచ్చాయి.

మహమ్మద్ ఆలీ జిన్నా సూచన మేరకు 1948 లో సైనిక చర్య చేపట్టి బలవంతంగా మీర్ అహ్మద్ యార్ ఖాన్ ను కరాచి తీసుకెవెళ్లి పాకిస్తాన్ లో విలీనం అయినట్లు సంతంకం పెట్టించారు. దీన్ని బలోచ్ ప్రజలు , ప్రిన్స్ అబ్దుల్ కరీం తిరస్కరించి 1948లో గెరిల్లా దాడులకు దిగి తిరుగుబాటు చేశారు. అయితే పాక్ సైన్యం ఈ తిరుగుబాటును అణిచి వేసి కరీంను జైల్లో పెట్టింది.

అలుపెరుగకుండా పాక్ పై తిరుగుబాట్లు చేస్తోన్న బలోచిస్థాన్ వాదులు

పాక్ పై పైన చెప్పుకున్నట్లు తొలి తిరుగుబాటుకు 1948లో ప్రిన్స్ అబ్దుల్ కరీం నేతృత్వం వహించారు. ఆయన అరెస్టు తర్వాత 1958-59 కాలంలో నౌషేరా ఖాన్ నాయకత్వంలో మరో తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు కారణం బలోచిస్తాన్ లో పాక్ సైన్యం చేస్తోన్న ఆకృత్యాలు, ఆధిపత్య ధోరణికి, రాజకీయ నేతలపై ఉక్కుపాదం మోపడం వంటి చర్యలను వ్యతిరేకిస్తూ జరిగింది. ఆ తర్వాత 1963 నుండి 1969 వరకు బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ తిరుగుబాటుకు నాయకత్వం వహించింది. పాక్ జైళ్లలో ఉన్న బలోచిస్థాన్ ఖైదీల విడుదల, బలోచ్ లోని గ్యాస్ సహా ఇతర వనరుల విషయంలో సమాన వాటా ఇవ్వాలని , వన్ యూనిట్ విధానం రద్దును డిమాండ్ చేస్తూ అంటే బలోచిస్థాన్, సింధ్, ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వా, అప్పటి తూర్పు పాకిస్థాన్, పంజాబ్ రాష్ట్రాలను కలిపివేసి కేంద్రపాలన ఏర్పాటు చేయాలని 1955 నుండి 1970 వరకు పాక్ పాలకులు వన్ యూనిట్ విధానం కోసం ఆలోచన చేశారు. దీన్ని అన్ని రాష్ట్రాల వారు తమ సంస్కృతి, భాష, సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతాయని విభేదించారు.

చివరకు 1970లో ఇది రద్దు చేయడం జరిగింది. ఈ డిమాండ్లపై బీఎల్ఎఫ్ పాక్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసింది. దీనికి షేర్ మహమ్మద్ బిజ్రానీ మర్రీ నాయకత్వం వహించారు. ఇతను పరారీ అనే గెరిల్లా యుద్ధ సంస్థను ఏర్పాటు చేసి పాక్ సైన్యంపై దాడులు చేశారు. చివరకు 1969 పాక్ సైన్యం- బీఎల్ఎఫ్ ల మధ్య కాల్పుల విరమణ జరిగింది. వన్ యూనిట్ విధానం రద్దు అయింది. ఈ గెరిల్లా వార్ లో పాల్గొన్న తిరుగుబాటు దారులకు పాక్ ప్రభుత్వం క్షమా బిక్ష ప్రకటించింది. ఆ తర్వాత 1973-77 కాలంలో తీవ్రమైన స్తాయిలో తిరుగుబాటు జరిగింది. దీనికి ఖైర్ బక్ష్ మారీ, అతాఉల్లా మెంగల్ వంటి స్థానిక గిరిజన సర్ధార్ లు నాయకత్వం వహించారు. ఇందుకు ప్రధాన కారణం జుల్ఫికర్ ఆలీ భుట్టో ప్రభుత్వం బలోచిస్తాన్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. ఇరాక్ నుండి బలోచ్ వాదులకు ఆయుధాలు అందుతున్నాయని వారిపై సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 80 వేల సైనికులు పాల్గొన్నారంటే బలోచ్ తిరుగుబాటు ఎంత పెద్ద స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడుల్లో బలోచ్ వాదులు ఏడు వేల నుండి పది వేల మంది మరణించినట్లు చెప్తారు. అదే రీతిలోపాక్ సైన్యంలోను మూడు నుండి ఐదు వేల మంది మరణించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జియా ఉల్ హక్ జుల్ఫికర్ ఆలీ భుట్టోను సైనిక చర్య ద్వారా దింపి అధికారంలోకి రావడంతో ఈ సమస్యను రాజకీయంగా పరిష్కరించడానికి సిద్ధపడటం, బలోచ్ నాయకులు ఆఫ్ఘాన్ లో శరణార్థులుగా వెళ్లడంతో ఈ తిరుగుబాటు ముగిసింది. ఇక ఆ తర్వాతి తిరుగుబాటు ప్రస్తుత పరిస్థితులకు దారి తీసిన తిరుగుబాటుగా చరిత్రకారులు చెబుతారు.

2006లో నవాబ్ అక్బర్ బుగ్టి హత్యతో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పెద్ద ఎత్తున తిరుగుబాటు లేవదీసింది. బలోచిస్థాన్ లో జనరల్ ముషారఫ్ సైనిక స్థావరాలు పెంచడం, చైనా పాక్ ఆర్థిక కారిడార్ సీపెక్ ప్రాజెక్టును ప్రారంబించడం వంటి చర్యలు బలోచిస్థాన్ ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసాయి. తమ వనరులు కొల్లగొడుతున్నారని, తమకు సరైన వాటా రావడం లేదని, పంజాబీల ప్రాబల్యం పెరుగుతుందన్న కారణాలతో బలోచీవాదులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు సీపెక్ ప్రాజెక్టుల్లో బలోచిస్థానేతరులకు ఉపాధి కల్పించడం వంటివి చర్యలు ఆగ్రహాన్ని తెప్పించాయి. అయితే దీన్ని వ్యతిరేకించిన మాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ గా పని చేసిన నవాబ్ అక్బర్ బుగ్టి హత్య కావడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇతను వనరుల్లో సమాన వాటాను డిమాండ్ చేశారు. అంతే కాకుండా గ్వాదర్ పోర్టు నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అతని హత్య బలోచిస్థాన్ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లింది.

బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటు ?

బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ 2000 దశకంలో ఏర్పాటు అయింది. ఇది సాయుధ గెరిల్లా యుద్ధ నైపుణ్యం కలిగిన సంస్థగా దీన్ని రూపొందించారు. 1973 -77 కాలంలో బలోచిస్థాన్ తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన ఖైబర్ బక్ష్ మర్రీ కుమారుడు మీర్ బలచ్ మర్రీ ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఓ రకంగా చెప్పాలంటే ఇతని తండ్రి ఖైబర్ బక్ష్ మర్రీ బలోచీల జాతీయవాద ఉద్యమానికి ఓ ముఖ్య ప్రేరణగా నిలిచారు. అతని కూమారుడి సారథ్యంలో ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయం పరిపాలన, ప్రత్యేక దేశం అనే డిమాండ్ తో పురుడు పోసుకుంది. ఈ సంస్థ ఆధునిక గెరిల్లా యుద్ధ తంత్రాలను పుణికిపుచ్చుకుంది. జనరల్ ముషారఫ్ సైనిక చర్యలు, బలోచ్ ప్రాంతంలో సైనిక స్థావరాలు ఏర్పాటు కావడం, బలోచ్ నేతలు, కార్యకర్తలు అదృశ్యం కావడం, హత్యలు కావించబడటం , పాక్ - చైనా ఆర్థిక కారిడార్ సీపెక్ లో భాగంగా గ్వాదర్ పోర్టు నిర్మాణం, గ్యాస్, గోల్డ్ వంటి సహజవనరులు తరలించడం, వీటిని ఖండిస్తున్న నవాబ్ అక్బర్ బుగ్టి హత్య తో బీఎల్ ఏ సంస్థ తన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.

పాక్ సైన్యం పైన, చైనా ప్రాజెక్టులపైన దాడులకు బీఎల్ ఏ దిగింది. ఇలా అంతర్జాతీయంగా బీఎల్ఏ బలోచిస్థాన్ దేశం ఏర్పాటు పై తన పోరాటం చేస్తూనే ఉంది. అవకాశం చిక్కినప్పుడల్లా పాక్ సైన్యం పైన, పాకిస్థాన్ లో బాంబులు పేల్చడం వంటి చర్యలతో తమ డిమాండ్ అంతర్జాతీయంగా చర్చ జరిగేలా పోరాటం చేస్తూనే ఉంది. ఈ సంస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మీర్ బలచ్ మర్రీ 2007లో నాటో దాడుల్లో మరణించారు. ఆ తర్వాత ఈ సంస్థను బషీర్ జెబ్ నడిపిస్తున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ కథాకమామీషు.

## టి జి ఎస్ఆర్టీసి ఎండీ సజ్జనార్ కు కీలక బాధ్యతలు అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం?





హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్, లేదా అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా నియమించే ఛాన్స్? కొద్ది రోజులుగా ప్రమోషన్ కోసం సైలెంట్ గా ఉంటున్న వీసీ సజ్జనార్ అధికారుల్లో పెద్ద యెత్తున మార్పులు చేస్తున్న ప్రభుత్వం. తనకు అనుకూలంగా ఉండే వ్యక్తి, కఠిన నిర్ణయాలు తీసుకునే వారిని నియమించుకునే ఆలోచన? అందులో భాగంగా సజ్జనార్ కు కీలక బాధ్యతలు.? మరి రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు వచ్చే అవకాశం..

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

లాహోర్ : భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో తమకు జరిగిన నష్టాలను పాక్ వెల్లడిస్తోంది. ఈ నెల 7వ తేదీ నుంచి జరిగిన దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని, మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలియజేసింది. ఇక పాకిస్తాన్ వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది మరణించారని, వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ కూడా ఉన్నట్టు వివరించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో 40 మంది పౌరులు చనిపోగా, 121 మంది గాయపడ్డారని పేర్కొంటూ పాకిస్తాన్ సైన్యానికి చెందిన డిజి ఐఎస్‌పిఆర్ ఓ ప్రకటనలో వెల్లడించింది. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి.. దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ”భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది” అని షరీఫ్ చౌదరి చెప్పారు.

## గుజరాత్ లో సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసిన తెలంగాణ పోలీసులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

సూరత్ లో 20 మంది నిందితులను అరెస్టు చేసిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు నిందితులపై తెలంగాణలో 60, దేశవ్యాప్తంగా 515 కేసులు పెట్టుబడులు, పార్ట్ టైమ్ జాబ్ సహా ఇతర సైబర్ నేరాలకు పాల్పడినట్లు గుర్తింపు నిందితుల నుంచి 20 మొబైల్స్, 28 సిమ్ కార్డులు. 4 ఏటీఎం కార్డులు, 5 చెక్ బుక్స్, 2 రబ్బరు స్టాంపులు, ఇతర డాక్యుమెంట్లు స్వాధీనం.

## ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 13

ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలకమైన గోవిందప్ప బాలాజీ ని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. గోవిందప్పను మైసూర్ లో అరెస్ట్ చేసిన సిట్ అధికారులు విజయవాడ కు తరలిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డికాంగ్రెస్ సర్కార్ వచ్చింది

కోసం రైతు మహోత్సవం నిర్వహణ.

88. పామాయిల్ పంటకు రూ. 8500 ధర పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కార్ ది ఒక్క ఏడాది లోనే రూ. 35,667 కోట్లు జమ చేశాం.

89. మహిళా సంఘాలకు స్కూల్ లు, హాస్టల్ లలో ఫుడ్ భాధ్యతలు.

90. బిసిల రిజర్వేషన్లు 42% పెంపు కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో బిసి పోరు గర్జన నిర్వహించినాము.

91. తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ నిషేదం.

92. హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్లోబల్ కేపబిలిటి సెంటర్ దేశంలోనే తొలి గ్లోబల్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు.

93. వడదెబ్బ కారణంగా ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి 4 లక్షలు సహాయం చేయనున్న ప్రభుత్వం.

94. గల్ఫ్ మృతులు 66 కుటుంబాలకు 3 కోట్ల 30 లక్షలు విడుదల చేసి 5 లక్షల చొప్పున జమ చేసిన ప్రభుత్వం.

95. కడెం ప్రాజెక్ట్ పూడిక తొలగింపునకు టెండర్ ఖరారు చేసిన ప్రభుత్వం.

96. గోర్ బోలి బంజారా బాష రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం.

97. రాష్ట్రంలో తాటి, ఈత కల్లుతో వైన్ అనుబంధ ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటుకు జర్మనీ పారిశ్రామికవేత్త అంగీకారం.

98. అవయవాల అక్రమ రవాణా అక్రమ మార్పిడీ చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోనున్న ప్రభుత్వం.

99. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆహార శుద్ధి పరిశ్రమలు.

100. జపాన్ పర్యటనలో కూడా తెలంగాణ రాష్ట్రం కోసం పెట్టుబడులు తెస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్.

ఇది మనందరికి గర్వ కారణం. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కో కొల్లలు ఉన్నాయి. కాంగ్రెస్ కార్యకర్తల్లారా వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండి. ఏడాదిన్నరలోనే ఇన్ని చేసాం ఇంకా మూడున్నర ఏండ్లు మనకు అధికారం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏం చేసింది అనే బి ఆర్ ఎస్ బి జె పి. సన్నాసుల చెంప చెల్లు మనేలా ఈ వంద పథకాలు చదివి వినిపించండి. ఇంకా వినే ఓపిక ఉందంటే మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి చెబుతాం అంటూ తగిన బుద్ధి చెప్పండి. పదేళ్ళు అధికారంలో ఉండి చేసిన అవినీతి సరిపోలేదు అని కాంగ్రెస్ సర్కార్ ను 18 నెలల లోనే కూలుస్తామనే బి ఆర్ ఎస్ ట్విట్టర్ లొట్ట పీసు పిట్ట కేటీఆర్ కు తగిన గుణపాఠం చెబుదాం.

# బలూచిస్తాన్ మద్దతు పట్ల హర్షం

## - సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి మే 13



పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బి ఎల్ ఏ) భారత్‌కు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, త్రివిధ దళాలు చూపిన వీరత్వం దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.

ఉగ్రవాదులపై గట్టి బదులు - బలూచిస్తాన్‌కి మద్దతుగా భారత్

ఇటీవలి కాలంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై దాడులు జరిపి 26 మందిని మృతి చెందించారు. దానికి ప్రతిస్పందనగా భారత్ త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘటన పట్ల బి.ఎల్.ఏ భారత్‌కు బలమైన మద్దతు ప్రకటించడంతో పిట్టా శ్రీనివాసరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. భారత్ ఆర్మీకి బలూచిస్తాన్ సహచరంగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా టెర్రరిస్ట్ దేశంగా గుర్తించాలని కోరారు.

పాక్ విచక్షణా రహిత పాలనపై విమర్శలు - నాలుగు ముక్కల పాక్‌ను ఊహించాలి

పాకిస్తాన్ పాలకుల దుర్నీతి, కుట్రల బాటవలెనే బలూచిస్తాన్ ప్రాంత ప్రజలపై పెట్టిన అన్యాయం, ప్రకృతి వనరుల దోపిడీ, దశాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలపై పిట్టా శ్రీనివాసరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పంజాబ్ ప్రావిన్స్ పాలకుల కుటిలకృత్యాలు బలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ఎదిగే దిశగా నెట్టేశాయని వ్యాఖ్యానించారు.

పి ఓ కే ను భారత్ లో విలీనం చేయాలి - మోదీకి విజ్ఞప్తి

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని, పాకిస్తాన్ నాలుగు ముక్కలు కావాలని, ప్రపంచ పటంలో పాక్ గల్లంతవ్వాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలు, ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలు పాక్‌కు నిధులు ఆపాలని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇటలీ దేశాలు ఐక్యరాజ్య సమితి ద్వారా ఒత్తిడి తేవాలని కోరారు.

భారత ఆర్మీకి ఘనవిజయం - సోఫియన్ ఎన్కౌంటర్ ఉదాహరణ

జమ్ముకశ్మీర్‌లోని సోఫియన్‌లో ముగ్గురు ఉగ్రవాదులను సైన్యం ఎన్కౌంటర్ చేయడం భారత ఆర్మీ శక్తిని ప్రపంచానికి చాటిందని తెలిపారు. “పాక్‌పై రాజీ లేని పోరాటం కొనసాగాలి. టెర్రరిజానికి మిగిలే స్థలం లేకుండా చేయాలి,” అని పిట్టా శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

# అధికారిక పదవులు వద్దు న్యాయ వ్యవస్థలోనే కొనసాగుతా

## పదవీ విరమణ కార్యక్రమంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13




భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేడు పదవీ విరమణ చేశారు. ఆయన 6 నెలల పాటు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించారు.

సుప్రీం కోర్టులో వీడ్కోలు కార్యక్రమం

సుప్రీం కోర్టులో జరిగిన సాంప్రదాయ వీడ్కోలు కార్యక్రమంలో న్యాయమూర్తి బి.ఆర్. గవాయి తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ఖన్నా మాట్లాడుతూ, “న్యాయవ్యవస్థ ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలి, అది బలవంతంగా పొందలేం” అని అన్నారు.

పదవీ విరమణ తర్వాత భవిష్యత్తు

సంజీవ్ ఖన్నా పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ పదవులను స్వీకరించబోనని స్పష్టం చేశారు. “నేను ఎలాంటి పదవీ విరమణ తర్వాతి హోదాను స్వీకరించను, కానీ న్యాయ రంగంలో కొనసాగుతాను” అని ఆయన తెలిపారు.

తదుపరి ప్రధాన న్యాయమూర్తి

సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా బి.ఆర్. గవాయి బాధ్యతలు స్వీకరించనున్నారని తెలిపారు. న్యాయవ్యవస్థ విలువలను గవాయి కొనసాగిస్తారని నాకు నమ్మకం ఉంది”లి అని ఆయన అన్నారు.

మొత్తంగా సంజీవ్ ఖన్నా భారత న్యాయవ్యవస్థలో కీలకమైన న్యాయమూర్తిగా గుర్తింపు పొందారు. పదవీ విరమణ తర్వాత కూడా న్యాయ రంగంలో కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయ అధికారులు ఆయన సేవలను కొనియాడారు

# ఉద్యమ నేత నేపాల్‌దేవ్ భట్టాచార్య

నివాస్ న్యూస్ ప్రతినిధి

కొల్‌కతా : రాజ్యసభ మాజీ సభ్యులు, కార్మిక ఉద్యమ నేత, 74 ఏళ్ల నేపాల్‌దేవ్ భట్టాచార్య మృతికి సిపిఎం, పలు ప్రజాసంఘాలు తీవ్ర సంతాపం తెలిపాయి. 1979లో ఎస్‌ఎఫ్‌ఐ తొలి అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, 1986 వరకూ కొనసాగిన ఆయన విద్యార్థి ఉద్యమ నిర్మాతల్లో ఒకరు. పశ్చిమ బెంగాల్‌లో అసంఘటిత కార్మికులను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించారు. బెంగాల్‌తోపాటు జాతీయ స్థాయిలో రవాణా కార్మికుల ఉద్యమానికి నాయకత్వం వహించారు. 2022 జులైలో జరిగిన అఖిల భారత రోడ్డు రవాణ కార్మికుల సమాఖ్య (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) 11వ మహాసభలో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సిఐటియు ఉత్తర 24 పరగణా జిల్లా కమిటీ అధ్యక్షులు కూడా. 1981లో బెంగాల్ నుంచి సిపిఎం తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఇటీవల ఆసుపత్రిలో చేరే వరకూ ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. బెంగాలీ సినిమా రంగంలోనూ ఆయన విశేషకృషి చేశారు. 2000లో మిథున్ చక్రవర్తి, దేవశ్రీ రారు నటించిన చకా చిత్రానికి ఆయన దర్శకత్వం వహించారు.

# మక్తల్ బస్టాండ్ లో రు 3.లక్షల 50 వేలు చోరీ



నివాస్ న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మహిళ డబ్బులు తీసుకుని బస్సులో వెళుతుండగా రూపాయలు.రు 3.5 లక్షలు చోరీకి గురైన ఘటన మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ బస్టాండ్ లో జరిగింది మక్తల్ వాసి ఉప్పరి మహేశ్వరి తన చెల్లెలి అవసరం నిమిత్తం రూపాయలు 3.5 లక్షలతో రాయచూరు బస్సు ఎక్కింది కొద్ది దూరం వెళ్ళాక చూడగా డబ్బు సంచి కనిపించక పోవడంతో. బోరున విలపిస్తూ మళ్లీ తిరిగి మక్తల్ కు వచ్చి మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సిసి పొట్టేజిని పరిశీలిస్తున్నారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆదంపూర్ వాయు సేనను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగం

## ఎయిర్ బేస్ లో జవాన్లను అభినందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13

మీరంతా చరిత్ర సృష్టించారు.. పాక్ కు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సత్తా చూపారంటూ" ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులను ప్రధానమంత్రి మోడీ ప్రశంసించారు. ఈ సందర్భంగా వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతుందని మోడీ అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం అణ్వాయుధాల బూచి చూపి బ్లాక్‌మెయిల్ చేయాలనుకున్నారు.. కానీ అణుబాంబు హెచ్చరికలను భారత్ చిత్తు చేసింది.. భారత్ మాతాకీ జై అనే నినాదం ప్రపంచమంతా వినిపిస్తోంది.. భారత్ మాతా కీ జై నినాదం శత్రువులకు నిద్ర లేకుండా చేసిందని ప్రధాని మోడీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులను ప్రశంసించారు. భారత వాయుసేన ప్రతిభను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని భవిష్యత్ కాలానికి మీరు ప్రేరణగా నిలుస్తారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత ఆర్మీ, నేవీ, వాయుసేనలు పాక్ సైన్యాన్ని గడగడలాడించాయి.. మన డ్రోన్స్, మిస్సైల్స్ పాకిస్తాన్ వాళ్లకు నిద్రలేకుండా చేశాయి.. మహారాణా ప్రతాప్ గుర్రం చేతక్ గురించి రాసిన కవితను వినిపించిన ప్రధాని.. ఈ కవిత మన ఆయుధాల సామర్థ్యానికి కూడా వర్తిస్తుందని.. భారత స్వాభిమానాన్ని కొత్త శిఖరాలకు చేర్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల పెన్షనర్ల సమన్వయ సమావేశం




పటాన్ చేరు: మే 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఈ సమావేశంలో మాట్లాడిన వక్తలు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల చేసిన అనుచితమైన వాఖ్యలను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండు చేసింది. ఎన్నికల సందర్భము ఉద్యోగులకు ఇచ్చిన హామీలు కరువుభత్యం విడుదల,బకాయిల చెల్లింపులు,పేరివిజన్,ఆరోగ్య కార్డుల జారి అంశాలు పద్నాలుగు నెలలు గడిచిన తర్వాత కూడ అమలు చేయకపోవడం పట్ల సమావేశం తీవ్ర నిరసన తెలిపింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగ లేదని ఉద్యోగుల సమస్యల తీరిచేదిలేదనేది ప్రభుత్వ బాధ్యతారాహిత్య చర్యగా పేర్కొన్నారు. ఏ పథకం ఆపాలో చెప్పినడం హాస్యాస్పదం అన్నారు. స్వలాభాపేక్ష లేకుండ ఏన్నో త్యాగాలకు సిద్ధమై తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులు,ఉపాధ్యాయుల చిన్న చూపు చూడడం,స్వార్థ పరులుగ చిత్రీకరించి ప్రజలనుండి వేరుచేసి చూపడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల సాధన కోసమే రాజకీయాలకు అతీతంగా గతంలో వివిధ సంఘాలలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు వహించిన విశ్రాంత ఉద్యోగులు నేడు సంఘటితమై తెలంగాణ ఉద్యోగుల పెన్షనర్ల సమన్వయ కమిటీగా ఏర్పడినామని,ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు మనోనిబ్బరాన్ని కల్పించాల్సిన బాధ్యత మాపై ఉందని,వారి సమస్యల సాధనలో వారిని సమన్వయం చేసి సమస్యల సాధన చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏలాంటి అపోహలకు పోకుండా సమన్వయంగా సమస్యల సాధనకై కలసిరావాలని ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు,కార్మికులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం బాకాయి పడ్డ 5విడతల కరువుభత్యం విడుదల చేయాలని,నూతన పి.ఆర్.సి ని అమలు చేయాలని బీ పెన్షనర్ల, ఉద్యోగుల,అన్నిరకాల బకాయిల విడుదల చేయాలని,ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు అన్నిరకాల ఆనారోగ్య సమస్యలకు,అన్ని కార్పోరేటు ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. సమస్యల సాధన కోసం ఉద్యోగ సంఘాలను ముఖ్యమంత్రి చర్చలకు పిలిసి సమస్యల సాధన పట్ల కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో పూర్వ ఉద్యోగ సంఘాల నాయకులు స్వామిగౌడ్,శ్రీనివాస గౌడ్,దేవిప్రసాద్ ,పాతూరి సుధాకర్ రెడ్డి,విఠల్,రవీందర్ రెడ్డి,రాజేందర్,హమీద్,భుజంగ రావు,గుండం మోహన్ రెడ్డి,శ్రీమతి సుమిత్రానంద్, వెంకటరెడ్డి,విజయలక్ష్మి,లక్ష్మన్,శ్రీనివాస రెడ్డి,రంగరాజు,రత్న వీరాచారి,హసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల చరిత్ర అందరికి తెలిసిందే



పటాన్ చేరు: మే 13 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని డిసిసి ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయంలో అదేవిధంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమయంలో జరిగిన యుద్ధం వాతావరణంపై వివరించడం జరిగిందన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా తీవిమర్శించడం జరిగిందని తెలిపారు. దానిని ఖండించిన తమ నాయకుడు జగ్గారెడ్డి పై కొంతమంది ఈటెల రాజేందర్ చెంచాలు అవగాహన రైతంగా ఇస్తానుసారంగా మాట్లాడడం సరికాదని తెలిపారు. జగ్గారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని వివరించారు. జగ్గారెడ్డి చేస్తున్న ప్రజాసేవ జిల్లాలోని కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో రాజకీయాల్లో వచ్చిన ఆయన పార్టీలు ఎందుకు మారడం జరిగిందో బహిరంగంగా చెప్పాలని తెలిపారు. అదే మాదిరిగా టిఆర్ఎస్ పార్టీలో ఆయనని కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వివరించారు. ఈ విషయం తమ నాయకుడు జగ్గారెడ్డి పై విమర్శలు చేస్తున్న చెంచాలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అక్రమార్జన లను కాపాడుకోవడానికి కోసమే ఈటల రాజకీయాలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. నిరుపేదల రైతుల భూములను కాజేసిన చరిత్ర ఈటెలదని తెలిపారు. బిజెపి పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేకపోవడంతో తన ఉనికిని కాపాడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మొదట తమ నేత జగ్గారెడ్డి పై విమర్శలు మొదట ఈటల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈటల కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తమ నాయకుడు జగ్గారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. డబ్బుల కోసం, అధికారం కోసం అని ఎప్పుడు పాకలాడలేదని వివరించారు. నిరుపేదల కోసం ఆయన జీవితాన్ని దారబోస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి మరి ప్రజలకు సేవ చేస్తున్నారని సంగతి ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. అలాంటి నాయకుని పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈటెల చెంచాలు చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మీ నాయకుడు ఈటల రాజేందర్ ను తీసుకొని వస్తే పటాన్ చెరు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు తమ సిద్ధమని తెలిపారు. జగ్గారెడ్డి పై ఆరోపణలు చేసిన రాజేందర్ చెంచాలకు రెండు రోజులు సమయం ఇస్తామని చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన జగ్గారెడ్డిని విమర్శించే ముందు మీ స్థాయిని ఒక్కసారి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, నాయకులు అక్కలి శ్రీనివాస్, జగన్, రామ్ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల విజయకేతనం




హనుమకొండ జిల్లా మే 13 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఈరోజు ప్రకటించిన సీబీఎస్ఈ ఫలితాలలో ఏకశిలా సీబీఎస్ఈ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మొన్న ఇంటర్, నిన్న ఎస్ ఎస్ సి, నేడు సీబీఎస్ఈ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మా ఏకశిలా విద్యాసంస్థలు విజయకేతనం ఎగురవేసాయి అని తెలిపారు.అత్యుత్తమ స్థాయి విద్యాబోధన, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, అంకితభావం గల ఉపాధ్యాయులు, విద్యా విధానానికి అనుకూలంగా వనరులను సమకూర్చడం మా ఏకశిలా విద్యాసంస్థల విజయ రహస్యాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యకు, జీవితంలో ఎదుగుదలకు అవసరమయ్యే నైపుణ్యాలను జోడించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలన్నదే మా ఏకశిలా విద్యాసంస్థల సంకల్పం అన్నారు. మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులను అభినందించి జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కృషి, పట్టుదలతో తమ తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని తెలిపారు.

మా విద్యార్థులు సాధించిన అత్యుత్తమ మార్కులు


ఏం సాయి హాసిని (487)- H.T No 28139504

ఎల్ సౌమిత (486)- H.T No 28139502

పి సాయి పౌర్ణిక్ (483) H.T No 28139557

ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజా తిరుపతిరెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి, రిశ్విక్ రెడ్డి , దినేష్ రెడ్డి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ కి రిమాండ్ పొడిగింపు..



విజయవాడ నివాస్ న్యూస్ మే 13

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండు న్యాయస్థానం పొడిగించింది.. ఇవాల్టితో రిమాండ్ ముగియనుండటంతో పోలీసులు ఆయన్ను విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, రిమాండును పొడిగిస్తూ న్యాయమూర్తి (జడ్జి) ఆదేశాలు జారీ చేశారు.. రిమాండు పొడిగించడంతో వంశీని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు..

# గిఫ్ట్ డీడ్ రద్దు చేయాలని ఇతర వారసులు కోరలేరు

## దాత చనిపోయిన అనంతరం ఒక వారసుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయాలని ఇతర వారసులు కోరలేరని స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 13



సీనియర్ సిటిజన్స్ చట్టం కింద ఇలాంటి వినతి చేసే అవకాశం అసలే లేదని తెలిపింది. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న పి. రోహిత్ సూర్య అనే వ్యక్తికి, ఆయన తాత సుబ్బారావు కొండాపూర్‌లోని జాగృతి ఫౌండేషన్స్‌లో 3, 4 అంతస్తులను రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ ద్వారా అందజేశారు. అయితే రోహిత్ తండ్రికి, సుబ్బారావు మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో గిఫ్ట్ డీడ్ రద్దు చేసేలా ఆదేశాలివ్వాలని సుబ్బారావు రాజేంద్రనగర్ ఆర్డీవోను సంప్రదించారు. విచారణ జరిపిన ఆర్డీవో... సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం దాన్ని రద్దు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. తనకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా రద్దు చేయడం చెల్లదని పేర్కొంటూ రోహిత్ హైకోర్టును ఆశ్రయించారు. సీనియర్ సిటిజన్స్ చట్టంలోని సెక్షన్ 23 (1)లో పేర్కొన్న విధంగా వృద్ధుల బాగోగులను చూసుకోవడం వంటి షరతులను గిఫ్ట్ డీడ్‌లో పేర్కొనలేదని తెలిపారు. అదీకాకుండా ఆర్డీవో ఆదేశాలు ఇచ్చిన తర్వాత తమ తాత చనిపోయారని తెలిపారు. అందువల్ల ఇతర వారసులు కూడా గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయాలని కోరలేరని తెలిపారు. వాదనలు విన్న జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం.. దీంతో ఏకీభవించింది.. వృద్ధులు జీవించి ఉన్నంత వరకే సీనియర్ సిటిజన్స్ చట్టం వర్తిసుందని తెలిపారు. తాత చనిపోయిన దృష్ట్యా గిఫ్ట్‌ను రద్దు చేస్తూ ఆర్డీవో ఇచ్చిన ఆదేశాలను కొట్టివేశారు.

# సాగర్, పులిచింతలలో తగ్గిన నీటి నిల్వలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు జిల్లా ప్రతినిధి : కృష్ణా బేసిన్‌లోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయి. వేసవి తీవ్రత పెరగడం, ఆరు నెలలుగా సరైన వర్షాలు లేకపోవడం, ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. శ్రీశైలం, నాగార్జుసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీల్లో నీటి నిల్వలు తగ్గడంతో ఈ ఏడాది ముందస్తు ఖరీఫ్‌పై రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కోస్తా జిల్లాల్లో గత నాలుగు రోజులుగా వేసవి తీవ్రత పెరిగింది. వడగాల్పులు ఉధృతమయ్యాయి. నీటి నిల్వలు తగ్గడం వల్ల తాగునీటి ఇబ్బందులు పొంచి ఉన్నాయి. శ్రీశైలంలో గరిష్ట నీటి నిల్వ 215.08 టిఎంసిలు కాగా, మంగళవారం 36.77 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. నాగార్జున సాగర్ జలాశయం గరిష్ట నీటి నిల్వ 312.04 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 136.65 టిఎంసిలు మాత్రమే ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగ్న, ప్రస్తుతం 26.29 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. మూడు జలాశయాల నుంచి దిగువకు నీటి విడుదల జరగడం లేదు. ప్రకాశం బ్యారేజీ గరిష్ట నీటి నిల్వ 3.07 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 2.69 టిఎంసిలు ఉన్నాయి. పులిచింతలలో నీటి నిల్వ పూర్తిగా తగ్గడం వల్ల ప్రకాశం బ్యారేజీకి కేవలం తాగునీటికి రోజుకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం, సాగర్ నుంచి పూర్తిగా నీటి విడుదల నిలిపివేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టు, కృష్ణా డెల్టాలో గత ఖరీఫ్‌లోనే అవసరానికి మించి కృష్ణా జలాలను వినియోగించుకున్నట్టు తెలంగాణ ప్రభుత్వం కృష్ణా వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ఫిర్యాదు చేయడంతో రబీకి కూడా కృష్ణా పరివాహక ప్రాంతానికి అరకొరగానే నీటి సరఫరా జరిగింది. ఈ నేపధ్యంలో గుంటూరు, పల్నాడు, ప్రకాశం, ఉమ్మడి కృష్ణా, బాపట్ల జిల్లాల్లో తాగునీటి ఎద్దడి పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో తాగునీటి పనులు పూర్తి కాకపోవడంతో పలు గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. గతేడాది కాలంలో కూడా జలజీవన్ మిషన్ ద్వారా పనులు పూర్తి కాలేదు. గుంటూరు జిల్లాలో మొత్తం 260 రక్షిత నీటి చెరువులు ఉండగా, సాగర్ కాల్వల నుంచి పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో పల్నాడు జిల్లాలో 200 చెరువుల్లో నీటి నిల్వలు పడిపోయాయి.

చిలకలూరిపేట, వినుకొండ తదితర ప్రాంతాలకూ తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. రాబోయే నెల రోజుల్లో వర్షాలు కురిస్తే పరిస్థితి మెరుగుపడుతుందని లేదంటే జలాశయాల్లో నీటి నిల్వలు మరింత తగ్గుతాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు పూర్తి స్థాయిలో కురవడానికి ఇంకా రెండు నెలల సమయం ఉందని, అప్పటివరకు తాగునీటికి తప్ప ఇతర అవసరాలకు నీటి విడుదల ఉండదని ఆ వర్గాలు తెలిపాయి.


# తాగునీరు, మెరుగైన శానిటేషన్ అందించాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

విజయనగరం టౌన్ : ప్రజలకు తాగునీరు, మెరుగైన శానిటేషన్ అందించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం జెడ్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల తెలియజేశారు. ముఖ్యంగా ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్య ఆరోగ్యశాఖ శుభ్రంగా పనిచేయాలన్న ముందుగా స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలని, అప్పుడే ప్రజలకు తాగునీరు, శానిటేషన్ అందుతాయని తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే కార్యాచరణ పొందేలా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను గాలి కొదిలేసిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని మరిచి, కేవలం వైసిపి నాయకులపై, పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపిసున్నాయని, వైసిపి నేత విడదల రజినీపై పోలీసులు అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో రెండో ప్రధాన పంట అయిన చెరుకు పండించే రైతాంగానికి కూటమి ప్రభుత్వం చెరుకు కర్మాగారాలన్నీ మూసి వేయించి, వారి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రైతాంగానికి మేలు చేసే రైతు భరోసా లాంటి ఎన్నో పథకాలు తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధి, సంక్షేమం పైన దృష్టి పెట్టాలని, లేదంటే ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి ధాన్యపు రాశులను గాలికి వదిలేసి అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నాడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తున్నాడు, అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారు.. కాని దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల రాశులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడు కానీ రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు


## అమరావతి లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 13**

30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయండి. ఈ ఏడాది రూ. 1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం. సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు. ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు.

## అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు వేయడానికి సిద్ధమైన భారత్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

ఇప్పటికే భారత్‌లో తయారయ్యే ఉక్కుపై సుంకాలు వేస్తున్న అమెరికా దీంతో కొన్ని అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు వేయడానికి సిద్ధమైన భారత్ ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థకు భారత్ తెలిపినట్టు సమాచారం.

## సాఫ్ట్వేర్ లైఫ్ సైన్సెస్ సంఘంలో జిసిసి హబ్ గా హైదరాబాద్ తెలంగాణ సీఎం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మీ 13**

హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## ఆర్‌డిటిని కాపాడుకోవాలి

అమరావతి బ్యూరో : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి ఐదు దశాబ్ధాలకుపైగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)ని కాపడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అఖిలపక్ష నాయకులు అన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'ఆర్డిటిని కాపాడుకుందాం' అనే అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావుల తోడ్పాటుతో పేదరిక నిర్మూలకనకు కృషి చేస్తున్న ఆర్టిటిని కాపాడుకోవాలన్నారు. ఒకవైపు విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ, మరోవైపు విదేశీ విరాళాలతో నడిచే సంస్థలను నిరోధించడం సహేతుకం కాదన్నారు.

## ఐ ఎన్ ఎస్ విక్రాంత్ ఎక్కడుందో చెప్పండి పిఎంఓ ఉద్యోగినంటూ కాల్!



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

పి ఎం ఆఫీస్ అధికారినని, తనకు ఐ ఎన్ ఎస్ విక్రాంత్ గురించి సమాచారాన్ని అందించాలని నావల్ కమాండ్ కార్యాలయానికి కాల్ చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేరళలోని కోజికోడ్కు చెందిన ముజీబ్ రెహమాన్ పి ఎం ఓఆఫీసర్ అంటూ నేవీ అధికారులకు కాల్ చేసి ఐ ఎన్ ఎస్ విక్రాంత్ ఎక్కడుందో తెలపాలని కోరాడు. అధికారులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రెహమాన్ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

## కావలి ప్రజలు గుంభనంగా చారిత్రిక తీర్పును ప్రకటించిన రోజు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 13**

అరాచక శక్తులకు ఇంటి దారి చూపి నిజమైన ప్రజా సేవకునికి ఆత్మీయ స్వాగతం చెప్పిన రోజు మే 13 న కావలి నియోజకవర్గ ఓటరు ఓ రాజకీయ విప్లవచైతన్యంతో వోటింగ్ కు పోటెత్తిన రోజు కావలి నియోజకవర్గ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖిస్తూ 31 వేలకు పైగా మెజారిటీ ఇస్తూ ఓటరు తమ మదిలో తీర్పును ఈ వి ఎం లో నిక్షిప్తం చేసిన రోజులి ఎమ్మెల్యే గా కావ్య క్రిష్ణారెడ్డి కి అపూర్వ మెజారిటీ ఇస్తూ స్నేహపూర్వక నాయకత్వం ద్వారా నిజమైన ఆత్మీయత, అభివృద్ధి, సంక్షేమం అందుకునేందుకు నాంది ప్రస్తావన చేసిన రోజు జయహో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి


## అమరావతి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 13**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం నుంచి అటవీ భూములను రక్షించలేనివారిపై ప్రభుత్వం చర్యలు. పెద్దిరెడ్డి కుటుంబీకులపై కూడా క్రిమినల్ చర్యలకు ప్రభుత్వం నిర్ణయం. విజిలెన్స్ డీజీ నివేదికతో చర్యలకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబంఅటవీ ప్రభుత్వ బుగ్గమఠం భూములఆక్రమణలపై విజిలెన్స్ డీజీ నివేదిక. భూములను సంరక్షించలేకపోయిన అధికారులపై శాఖాపరమైన చర్యలు.

## ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ని కలిసిన చంద్రబాబు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 13**

చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో 40 నిమిషాలు చంద్రబాబు భేటీ. చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్‌తో మర్యాదపూర్వకంగా సీఎం చంద్రబాబు భేటీ.

## వారిని నట్టింట్లోనే ఖతం చేశాం ప్రధాని మోదీ

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరంలో పర్యటించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందర్నీ ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో ఉన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి ముచ్చటించిన ప్రధాని మోదీ.. అక్కడి నుంచే పాకిస్తాన్‌కు గట్టి సందేశం పంపించారు. భారత్‌కు చెందిన అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అయిన ఎస్-400 మిసైల్ సిస్టమ్‌ను ధ్వంసం చేశామని పాకిస్తాన్ అబద్ధాలు చెబుతుండగా.. అదంతా తప్పేనని నిరూపించేందుకు ఎస్-400 మిసైల్ సిస్టమ్ ముందు నిలబడి ప్రధాని ప్రసంగించారు. అంతేకాకుండా భారత్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి ధ్వంసం చేశామని చెబుతున్న పాక్‌ను అంతర్జాతీయంగా నవ్వుల పాలు చేసేందుకు.. ప్రధాని మోదీ అక్కడ పర్యటించినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఈ సందర్భంగా ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. అక్కడి సైనికుల ధైర్యపరాక్రమాలను ప్రపంచానికి చాటి చెబుతూ.. వారికి సెల్యూట్ చేశారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోదీ.. ఆ నినాదం ప్రస్తుతం శత్రువుల చెవుల్లో మారుమోగిపోతోందని తెలిపారు. ఆ నినాదమే ఇప్పుడు శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని పేర్కొన్నారు. మన అక్కాచెల్లెళ్లు, బిడ్డల నుదుటిపై ఉన్న సిందూరం తుడిచినవారిని వారి ఇంట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతం చేయాలని భారత సైన్యం శపథం చేసిందని.. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువేనని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. పాకిస్తాన్ అణ్వాయుధాలు ప్రయోగిస్తామని చేస్తున్న



బ్లాక్‌మెయిల్‌ను ప్రధాని మోదీ కొట్టిపారేశారు. భారత సైన్యం శక్తిసామర్థ్యాలు చూసిన తర్వాత తన జీవితం ధన్యమైందని పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశారని.. అది ఆకాశం నుంచి పాతాళం వరకు వినిపించిందని తెలిపారు. ఆదంపూర్ గడ్డపై నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని వెల్లడించారు. భారత సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ఇప్పుడు అంతర్జాతీయంగా మార్మోగుతోందని ప్రధాని మోదీ వివరించారు. భారత సైన్యానికి దేశంలోని ప్రతీ ఒక్క పౌరుడు మద్దతుగా నిలిచారని.. ఈ సందర్భంగా భారత దళాలకు కృతజ్ఞతలు చెప్తున్నారని వెల్లడించారు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం, మన విధానమని తేల్చి చెప్పారు.

## అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం హిమంత బిశ్వ శర్మ

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 13**

పాక్‌తో కాల్పుల విరమణపై మోదీని ప్రశ్నించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్న సీఎం 1971 యుద్ధంలో గెలిచినా పీఓకేను, సిలిగుడి కారిడార్‌ను కాంగ్రెస్ పట్టించుకోలేదని విమర్శ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆ వ్యూహాత్మక ప్రాంతాలను ఎందుకు తీసుకోలేదని ప్రశ్న 'ఆపరేషన్ సింధూర్' లక్ష్యాలు నెరవేరాయి, అందుకే కాల్పుల విరమణ అని వెల్లడి పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశ్నించే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రస్థాయిలో విమర్శించారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను తుదముట్టించేందుకే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు వెల్లడించారు. 1971 నాటి ఇండో-పాక్ యుద్ధంలో భారత్ చారిత్రక విజయం సాధించినప్పటికీ, పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకోవడంలోనూ, కీలకమైన సిలిగుడి కారిడార్ ('చికెన్ నెక్ ఆఫ్ ఇండియా')ను విస్తరించడంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విఫలమైందని ఆయన నిలదీశారు. గౌహతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హిమంత ఈ వ్యాఖ్యలు చేశారు. 1971 యుద్ధానంతర పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఆనాడు భారత సైన్యం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. పీవోకేను మన దేశంలో విలీనం చేయడానికి, అలాగే ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే వ్యూహాత్మకంగా కీలకమైన సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేరకైనా విస్తరించుకోవడానికి అదే సరైన తరుణం. కానీ, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని హిమంత ప్రశ్నించారు. ఒకవేళ




ఇందిరాగాంధీ జీవించి ఉంటే, నేరుగా ఆమెనే ఈ ప్రశ్నలు అడిగేవాడినని ఆయన అన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు సమీపంలో ఉన్న ఈ కీలక ప్రాంతాలను ఆనాడే భారత్ తన అదుపులోకి తీసుకుని ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ అందుకే.. ఇటీవల పాకిస్థాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై కూడా హిమంత స్పందించారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మూలాలను సమూలంగా పెకిలించడానికి 'ఆపరేషన్ సింధూర్' చెపట్టాం. నిర్దేశించుకున్న లక్ష్యాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అందుకే, పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది" అని ఆయన వివరించారు. ఉగ్రవాదులకు మద్దతునిచ్చిన పాకిస్థాన్ సైన్యానికి కూడా భారత బలగాలు తగిన రీతిలో సమాధానం చెప్పాయని ఆయన పేర్కొన్నారు. భారత సైనిక శక్తి ముందు నిలవలేమని గ్రహించిన పాకిస్థాన్, చివరికి కాళ్లబేరానికి వచ్చిందని అన్నారు.

## క్వారీల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి : సమావేశంలో కలెక్టర్ పి.ప్రశాంతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

రాజమహేంద్రవరం : క్వారీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్‌ఎంసి, మైన్స్, ఆర్ అండ్ బి తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరం సమీపంలోని, రామదాసు పేట, సుబ్బారావు నగర్‌లోని మెటిరియలాజికల్ బెల్టులో మూడు దశాబ్దాలుగా రోడ్డు మెటల్ క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు. క్వారీ లీజు పొందిన 51 సంస్థలు మెటల్ తవ్విన అనంతరం క్వారీని మట్టితో పూడ్చాలి అనే నిబంధనని పాటించలేదనే విషయం తెలియ వచ్చిందన్నారు. ఈ క్వారీల వల్ల రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ రహదారి మార్గంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. క్వారీ లీజు సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా క్వారీలని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని లీజు దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, దానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు లైటింగ్, సైన్ బోర్డులు, సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్కడ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి సాంకేతిక అంశాల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన లీజుదారుల వివరాలను అన్ని శాఖలకు పంపాలని, రిక్లమేషన్ ఛార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తదుపరి 22ఎ కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణ చర్చించారు. రాజేంద్రనగర్, సుబ్బారావు పేట, నెహ్రూ నగర్, బర్మా కాలనీ, బత్తిన నగర్, సంజీవయ్య నగర్, సింహాచల నగర్, రామదాసు పేట, ఆనంద నగర్‌లో ఉన్న 22ఎ భూముల క్రమబద్ధీకరణ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణిభూషణ్‌రెడ్డి, నగర ప్రణాళిక అధికారి జి.కోటయ్య, ఎస్ఇ ఎంసిహెచ్.కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ ఎస్‌బివి.రెడ్డి, డిపిఆర్ఒ వై.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కొండపి లో రోజు,రోజుకి ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్న వైఎస్ఆర్ పార్టీ?

## గతం లో బలమైన పార్టీ గా ఉండి నేడు బలహీనపడటానికి కారణాలు ఏంటి, కారకులు ఎవరు?

## ఆది నుండి పార్టీ కి వెన్ను దన్నుగా ఉన్న ఆ సామాజికవర్గాల ఓటర్లు పార్టీకి దూరమైనట్లేనా?

(కొండపి వైసిపి పార్టీలో ప్రత్యేక కథనం)

సింగరాయకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** మే 13. రాజకీయంలో ఓడలు బల్లవుతాయి , బళ్ళు ఓడలవుతాయి,, ఏ క్షణాన అధిష్టానం చెప్పుడు మాటలు వింటుందో. ఆ మరో క్షణంలోనే , ఏ పార్టీ అయినా సరే అక్కడికక్కడే ఘోర ఓటమిని చవి చూడవలసి వస్తుంది రాజకీయంలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో చెప్పుడు మాటలు కి, ప్రాధాన్యత కల్పించకుండా, సమర్థవంతమైన దమ్ము ధైర్యం కలిగిన, ప్రజా నాయకులకి పార్టీ పగ్గాలు, అప్ప చెబుతున్నాము, గెలిపించుకొని రా, అని భరోసా కల్పించిన నాడే, ప్రజలు ఓటర్లు ఆ నమ్మకాన్ని, మరింత సమర్థవంతముగా, పార్టీ పట్ల కార్యకర్తలు నాయకులు ఓటర్లు, అండదండలుగా ఉంటారని రాజకీయ విశ్లేషకుల, మరియు వైసీపీ పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ,

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాల పరిధిలోని కొండపి నియోజకవర్గం ఒకటి. ఈ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి అన్ని రాజకీయ పార్టీల వైపు నుండి ఇక్కడ ఆదిపత్య కులాల వారే పోటీ చేస్తూ, గెలుస్తూ వచ్చారు.

ఇక్కడి ప్రజలు ఓటర్లు చాలా తెలివైన వారు చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు అదేవిధంగా రాజకీయం గా ఆర్థికంగా. చాలా చైతన్య వంతులు కూడా, అయితే 2009 లో డీలిమిటేషన్ లో భాగంగా ఈ కొండపి నియోజకర్గం %వా.జ%. రిజర్వుడ్ నియోజకవర్గంగా మారిపోయింది.అప్పుడు టీడీపీ,కాంగ్రెస్ మధ్య ఎన్నికల రణరంగంలో ఇరు పార్టీలకు సంబంధించిన నేతలు పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అయితే ఆ తరువాత జరిగిన 2014,2019,2024, సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన వైయస్ఆర్ సీపీ,తెలుగుదేశం పార్టీ ల మధ్యే ప్రధాన పోటీ ఏర్పడగా 2014,2019,ఎన్నికల్లో స్వల్ప మెజారిటీ తో గెలుపొందిన టీడీపీ 2024 ఎన్నికల్లో మాత్రం నియోజకవర్గ చరిత్ర లోనే కనీ వినీ ఎరుగని రీతిలో భారీ మెజారిటీ గొప్ప విజయంసాధించి ముచ్చటగా మూడో సారి విజయఢంకా మోగించింది.అయితే ఇక్కడ వైఎస్ఆర్ సీపీ ఓటమి కి కారణాలు కూడా లేకపోలేదు, అయితే ఇక్కడ మరొక విచిత్రం ఏమిటంటే తాడేపల్లి నేతలు చేసిన పెద్ద తప్పు ఏమిటంటే రెండు సార్లు వరుసగా గెలవాల్సిన కొండపి వైసిపి నాయకుడు అన్ని వర్గాల ప్రజల హృదయాలను గెలుసుకున్న ప్రజానేతని కాదని అధిష్టానం చెప్పుడు మాటలు విని పెద్ద తప్పు చేసింది. ఇక్కడ అప్పటిదాకా పార్టీ కోసం పని చేసిన అభ్యర్థిని కాదని కొత్త అభ్యర్థిని తీసుకొచ్చి పోటీ చేయించడమే. అధిష్టానం తీసుకున్న ఏకపక్ష ధోరణి అనాలోచిత,తప్పుడు నిర్ణయాల వల్ల రెండు సార్లు చేజేతులా కొండపి వైసిపి పార్టీ ఓటమి నీ కొని తెచ్చుకున్నట్లైంది.ఇక్కడ వైయస్ఆర్ సీపీ ఓటమి కి ఇంకొక ప్రధాన కారణం కూడా ఒకటి ఉంది అదేంటంటే ఈ నియోజకవర్గం .నియోజకవర్గం అయినప్పటి నుండి ఇరు పార్టీ ల నుండి కూడా హరిజన సామాజిక వర్గాల వారే అభ్యర్థులుగా పోటీ చేస్తూ వచ్చారు.కానీ 2024 లో వైయస్ఆర్ సీపీ మాత్రం హరిజన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని కాదని ఆర్థికం గా బలవంతుడు అనే కారణం చేత ఆది ఆంధ్ర సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ని బరిలోకి దించింది.కానీ ఆ ప్రయోగం బెడిసి కొట్టడం తో భారీ ఓటమి తేడాతో వైయస్ఆర్ సీపీ పాలయ్యింది.ఇవన్నీ ఒకెత్తు అయితే ప్రస్తుతం ఇక్కడ పార్టీ ఇంఛార్జి గా ఉన్న డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ నీ,పార్టీ లో వున్న నాయకుల్ని సమన్వయం చేయడం లో పూర్తి గా విఫలమయ్యారని నియోజకవర్గం లో నీ వైయస్ఆర్ పార్టీ వాళ్ళే బహిరంగం గా చర్చించుకుంటున్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయం నేతలను చేసే విధానంలో ఇప్పటికీ సఫలీకృతం కాలేకపోతున్నారు, ఇదిలా ఉండగా ఇటీవల సింగరాయకొండ లో జరిగిన ఒక సంఘటన లో ముస్లిమ్ మైనార్టీ పలువురు నాయకులను ఇక్కడ ఉన్న వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి అప్పట్లో ప్యాకేజీలు తీసుకున్న పలువురు నేతలు ఇప్పుడు పార్టీ కి అంటీ అంటున్నట్లుగా వ్యవహరించడం ఆయన తీవ్రస్థాయిలో పలువురిపై ఆవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు చెప్పుకుంటున్నారు, నేనెవ్వరిని పిలవననీ,ఎవ్వరినీ బతిమాలననీ, అవసరమైన వాళ్ళే వస్తారని బాహాటంగానే అన్నట్లు వైఎస్ఆర్ సీపీ వాళ్ళే చెవులు కొరుక్కుంటున్నారు.దీంతో ఒకెత్తు అసహనానికి లోనైన ముస్లిమ్ నాయకులు పార్టీ లో తమకు జరిగిన అవమానం గురించి అంతర్మధనం లో పడ్డారని పలువురు ముస్లిం నాయకులు ఆరోపిస్తున్నారు, పార్టీ కోసం అహర్నిశలు పని చేసినవారికి పార్టీని బలంపేతం చేసే వారి పట్ల ఇక్కడ ప్రథమ ప్రాధాన్యత కల్పించే విధానంలో పూర్తిగా పార్టీ నాయకత్వం విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు,

నియోజకవర్గం లో వినిపిస్తున్న మాట.ఏది ఏమైనా ఇంఛార్జి య్నొక్క ధోరణితో విసుగెత్తిపోయిన పలువురు సీనియర్ జూనియర్ నాయకులు, అది కూడా పార్టీ కి బలమైన ఓటు బ్యాంక్ గా చెప్పు కునే హరిజన రెడ్డి, ముస్లీం యాదవ. మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పార్టీ కి దూరం గా ఉంటున్నారని నియోజకవర్గం లో కోడైకూస్తుంది. దీంతో కొండపి వైసిపి పార్టీ గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పలువురు నేతలు సీనియర్లే అంటి అంటున్నట్లుగా వ్యవహరించడం కోస మెరుపు, ఈ పరిస్థితి నియోజకవర్గం లో ఇన్ని జరుగుతున్నా పార్టీ అధిష్ఠానం మాత్రం చక్కదిద్దే చర్యలు చేపట్టక పోగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందనీ ఇది రాబోవు రోజుల్లో పార్టీ కి తీవ్ర నష్టం కలిగిస్తుందని కొంత మంది వైఎస్ఆర్ సీపీ కి చెందిన వాళ్ళే బహిరంగం గా మాట్లాడుకుంటున్నారు.చూద్దాం పార్టీ అధిష్టానం ఏ మేరకు స్పందించి నిర్ణయం తీసుకుంటుందో, కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వరుసుగా మూడుసార్లు ఘోర ఓటమి పరాజయం పాలు అవుతుంటే, తాడేపల్లి పెద్దలు మాత్రం చెప్పుడు మాటలు చెప్పేవారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నియోజకవర్గానికి బలమైన ప్రజాబలం కలిగిన అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించుకున్న ప్రజా నేత కోసం ప్రజలు ఓటర్లు ఎదురుచూస్తున్నారు, ఇప్పటికైనా తాడేపల్లి పెద్దలు అనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి, ఈ దఫా శాసనసభ ఎన్నికల్లో కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ నియోజకవర్గంలో నుంచి గొప్ప విజయం సాధించాలి అంటే అన్ని వర్గాల ప్రజల మద్దతు కలిగిన ప్రజా నేతని, ప్రజా సమస్యలపై దమ్ము ధైర్యం కలిగిన, నాయకుడ్ని, ప్రజలు ఓటర్లు ఆకర్షించే ప్రజా నాయకుడిని కలిగిన సమర్థవంతమైన నేతని ఈ నియోజకవర్గంలో, అతి త్వరలో సమన్వయకర్తగా నియమించినట్లయితే, రాబోయే శాసనసభ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు విజయం ఖాయమని, కార్యకర్తలు నాయకులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా రాబోయే ప్రజా నేతకి మద్దతు పలికే విధముగా సహకరిస్తారని అసలు సిసలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చెప్పుకుంటున్నారు, అధిష్టానం, తాడేపల్లి వైసిపి పెద్దల్లారా, ఇకనైనా చెప్పుడు మాటలు వినకుండా, సీరియస్ గా, నిర్ణయాలు తీసుకొని, కొండపిలో గెలుపు కావాలంటే ప్రజా ఆకర్షణ కలిగిన ప్రజా నేతని సమర్థవంతమైన వ్యక్తిని ఇక్కడ అతి త్వరలో నియమించినట్లయితే పార్టీకి కార్యకర్తలకి నాయకులకి మరియు ఓటర్లకి ప్రజలకి మరింత బలం చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు, వైసిపి తాడేపల్లి పెద్దల్లారా మేల్కొండి

# ఘోర రోడ్డు ప్రమాదం - ఐదుగురు కూలీలు మృతి



వినుకొండ (పల్నాడు)**నివాస్ న్యూస్ ప్రతినిధి** పల్నాడులో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు కూలీలు మృతి చెందారు. గుంటూరు– కర్నూలు జాతీయ రహదారి వినుకొండ మండలం శివాపురం గ్రామం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లి గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు నరసరావుపేట వద్ద బొప్పాయి కోతకు బొలెరో పార్సిల్ వాహనంలో వెళుతుండగా శివాపురం వద్ద ఎదురుగా వస్తున్న కొబ్బరికాయల లోడ్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు.

తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న మరో ఇద్దరు మహిళా కూలీలను, బొలెరో వాహనం డ్రైవర్‌ను వినుకొండ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అప్పులు.. నష్టాలు - కౌలు రైతు ఆత్మహత్య




ముప్పాళ్ల (గుంటూరు) **నివాస్ న్యూస్ ప్రతినిధి** గడ్డి మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చాగంటిపాలెం గ్రామంలో జరిగింది. చాగంటి వారిపాలెం గ్రామానికి చెందిన కౌలు రైతు ఆళ్ళ ఆదినారాయణ (45) ఐదు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని మిర్చి, వసుపు పంటలను సాగుచేస్తున్నాడు. సుమారు 10 లక్షల రూపాయల వరకు అప్పుచేసి పెట్టుబడి పెట్టి పొలం సాగుచేస్తున్నాడు. ఈ క్రమంలో పంటలలో ఆశించిన దిగుబడి రాకపోగా ధరలు కూడా అంతంతమాత్రంగానే ఉండడంతో అప్పులు పెట్టి పంట సాగుచేయడం నష్టాలు రావడంతో ఏమి చేయాలో పాలుపోక సోమవారం ఇంటి వద్దే గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇది గమనించిన అతని కుటుంబ సభ్యులు హుటాహుటిన నర్సారావుపేట ప్రైవేటు వైద్యశాలకు తీసుకుపోగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. రైతుకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

# హమ్మయ్యా ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.

నివాస్ న్యూస్ సినిమా



మేఘా హాట్ ఇన్ శారీ